విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శుక్రవారం 16 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రగతి వైపు పయనిద్దాం

ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి సమర్ధవంతమైన పాలన అందించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాను ప్రగత వైపు నడిపించేందుకు అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు.

- మురిసిన మువ్వన్నెల పతాకం
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి
- స్వాతంత్ర సమరయోధులకు సత్కారం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆలోచింపచేసిన శకటాల ప్రదర్శన
- ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం స్థానిక పోలీస్ పరేడ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమం, గ్రామ వాలంటీరు శాఖామాత్యులు డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్.పి ఎ.ఆర్. దామోదర్‌లతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయాధీశులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, మీడియా ప్రతినిధులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేసారు. మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి, హంగు, ఆర్భాటాల్లేకుండా సమర్ధవంతమైన పాలన సాగించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలను చేపట్టుచున్నారన్నారని మంత్రి తెలుపుతూ, జిల్లా ప్రగతిపై సమగ్రంగా తన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. స్వాతంత్ర్య సమరయోధులు ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, మాటుమడుగు సుబ్రహ్మణ్యం కుమార్తె శ్రీమతి దాసరి నాగ సులోచన, కరవాది వెంకటేశ్వర్లు కుమార్తె శ్రీమతి సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరి రావు, గన్నవరపు వందనం కుమారుడు భాస్కర్ రావులను మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా సన్మానించారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వ్యవసాయ శాఖ, సమగ్ర శిక్ష, విద్య శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, జలవనరుల శాఖ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, అటవీ శాఖలు, ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ శకటానికి మొదటి బహుమతి, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా శాఖ శకటానికి రెండో బహుమతి, విద్యా శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందచేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :

నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థులు, సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థులు, బండ్లమిట్టలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గుంటూరు ఆక్స్ ఫోర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గౌతం మోడల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చైతన్య ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్.పి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

మంచం పట్టిన 'పాలుట్ల'

- 30 మందికి పైగా విష జ్వరాలు
- పదిమందికి పైనే యర్రగొండపాలెం ఆసుపత్రిలో చేరిక
- వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు గిరిజనుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-యర్రగొండ పాలెం : మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గూడెంలో 30 మందికి పైగా గిరిజనులు విష జ్వరాలు, మలేరియాతో మంచం పట్టారు. వీరిలో పెద్దలు, పిల్లలు కలిపి 10 మందికి పైగా యర్రగొండ పాలెం వైద్యశాలలో గురువారం చేరి చికిత్స పొందుతున్నారు. జ్వరం సోకిన చిన్న పిల్లలకు వైద్యులు సెలైన్ బాటిళ్లను ఎక్కిస్తున్నారు. యర్రగొండపాలేనికి 40 కి.మీ దూరంలో ఉన్న పాలుట్ల గూడెం నుంచి వైద్యశాలలకు రావాలంటే రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజుల నుంచి జ్వరం తగ్గకపోవడంతో చెవుల పొట్టి పోతమ్మ, చెవుల వీరమ్మ, మండ్లి అంజయ్య, మరో ఐదుగురు వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారు. గూడెంనకు చెందిన చిన్నారులు కుడుముల నందిని, దేశావత్ అభినాయక్, నిర్మల, చెవుల హను మమ్మ, చెవుల అంజలి, దంసాని వీరయ్య తదితరులు జ్వరంతో బాధపడుతుండటంతో తల్లిదండ్రులు యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. వీరు గాక గూడెంలో మరో 20 మందికి పైగా జ్వరాలు ఉన్నాయని దేశావత్ సురేష్ నాయక్, గూడెం గిరిజనులు తెలిపారు. కలెక్టర్ స్పందించి వెంటనే వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహానుభావుల పోరాట ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు

- విద్యుత్తు శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్
- పోలీసు కవాతు మైదానంలో పంద్రాగష్టు వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : మహానుభావుల త్యాగం, వీరోచితమైన పోరాటాల కృషి ఫలితంతోనే స్వాతంత్ర్యం ఫలాలు అందుకున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. బాపట్ల జిల్లా కేంద్రంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్తాబు చేసిన పోలీస్ కవాతు మైదానం త్రివర్ణ పతాకాలు, ప్రేక్షకులతో నిండిపోయింది. స్వాతంత్ర వేడుకల్లో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసులు నిర్వహించిన కవాత్‌ను ఆయన పరిశీలించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి, పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం.మాలకొండయ్య కలిసి ప్రాంగణంలో పర్యటించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.చిన్నారుల కేరింతలు, ప్రేక్షకుల కరతాల ధ్వనులు అంబరాన్ని అంటాయి. అభివృద్ధి, సంక్షేమాన్ని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు మదినిండా జాతీయ భావం నింపుకుని కేరింతలతో ప్రదర్శనలను మరింత ప్రోత్సహించారు. అనంతరం స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన సమరయోధుల కుమారులను మంత్రి ఘనంగా సత్కరించారు. ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా నెరవేరుస్తుందని మంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టగానే నెరవేర్చారని చెప్పారు.

విద్యుత్ శాఖ అధికారులు రూపొందించిన శకటానికి ప్రథమ బహుమతిని మంత్రి రవికుమార్ ప్రకటించారు. గృహ నిర్మాణ శాఖ శకటానికి ద్వితీయ బహుమతిని అందజేశారు. విద్యాశాఖకు తృతీయ బహుమతిని మంత్రి అందించారు.

భరతమాత ముద్దు బిడ్డల ప్రాణత్యాగ

ప్రతి ఫలమే స్వాతంత్ర్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భరతమాత ముద్దు బిడ్డల ప్రాణత్యాగాలు, స్వాతంత్ర్య పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర ఫలాలు అందుకున్నామని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా గురువారం బాపట్ల పోలేరమ్మ గుడి వెనుక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సీపీఐ, ఏఐటియుసి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి వందనం చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత శాసనమండలి పార్లమెంట్ భవనంలో సెంగోల్ రాజదండం స్థానంలో రాజ్యాంగం ప్రతిష్టించాలని ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైన భారత దేశ రాజ్యాంగాన్ని కాషాయ కర్ణ చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వంపై భారతదేశంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా మరో స్వతంత్ర సంగ్రామం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు మామిడి బత్తుల అశోక్, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు కంచర్ల యేసు రత్నం, పల్లప్రోలు ఫనింద్ర, పొన్నగంటి శీను, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి', ప్రేమలు

విశాలాంధ్ర - ఒంగోలు: శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18వ తేది మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధ మైందని అన్నారు. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవు తుందన్నారు. జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించిందన్నారు. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలు పంచుకున్నారన్నారు.

కనిగిరి ఏఎంసీ ఛైర్మన్గా యారవ



విశాలాంధ్ర-పామూరు : కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులును అధికారికంగా ప్రకటించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. గురువారం కనిగిరి వ్యవసాయం మార్కెట్లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు యారవ శ్రీనివాసులు పాల్గొని జెండా ఆవిష్కరం చారు. ముందుగా మార్కెట్ కమిటీ సిబ్బంది శ్రీని వాసులును సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా శ్రీనివాసులుకు గ్రీన్ సిగ్నల్ లభించిందని, త్వరలో అధికారికంగా ప్రకటన రావాల్సి ఉందని టిడిపి నాయకులు భావిస్తున్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : స్వాతంత్ర విలువలను విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మోడల్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ ఆవిష్కరించారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వతంత్రపు విలువలను వివరించారు. ఈ క్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కిషోర్, వైస్ చైర్మన్ భార్గవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జెండా ఆవిష్కరణకు భాజపా అధ్యక్షులు సురవరం వీరారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ ఈ మేరకు స్వాతంత్ర సమరయోధుల చేసిన త్యాగాలు మరువలేనివి అని ఆయన కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ బొచ్చు మల్ల రెడ్డి, రాష్ట్ర మైనారిటీ మోర్చా స్టేట్ కౌన్సిల్ కాసింపీరా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భూలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు తహసిల్దార్ కార్యాయంలో తహసీల్దార్ జయవర్ధన్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి టి వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై వేముల సుధాకర్, మండల ప్రాథమిక వైద్యశాలలో వైద్యాధికారిని డాక్టర్ సోనీ, పశు వైద్యాధికారిణి బి నందన, ఎంఈఓ కార్యాలయంలో ఎంపీపీ భూలక్ష్మిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూలక్ష్మి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం లభించేందుకు నాడు మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, జవహర్ లాల్ నెహ్రూ, బిపిన్ చంద్రపాల్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్ ఎందరో మహనుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్రం అన్నారు. నాటి నాయకుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకుసాగాలనిపిలుపునిచ్చారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : పివిఎస్ సిపి విద్యాసంస్థల నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ డా''గీతారాణి పాల్గొని మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్రగూర్చి వివరించారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్వాతంత్రం కొరకు ఎందరో మహనీయులు అసువులు బాసారని అందుకోసం స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిందని వెలిగండ్ల జడ్పిటిసి గుంటకు తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మండలంలోని గుడిపాటిపల్లి సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం, రిబ్కా, నాగులవరం సర్పంచ్ దమ్ము లక్ష్మి కుమారి, జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, పందువ సర్పంచ్ మల్లెల మహేష్, రాళ్లపల్లి సర్పంచి గోన సుదర్శన్, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, బల్లవరం సర్పంచ్ చిలకల కోటేశ్వరమ్మ హుస్సేన్ పురం సర్పంచ్ దద్దాల మంజు భార్గవి సచివాలయం వద్ద స్వతంత్ర దినోత్సవం సంద ర్భంగా జండా వందనం చేసి స్వీట్లు పంచిపెట్టారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : శ్రీరామ్ న గర్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కుంచాల ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు హార్ ఘర్ తరంగాలలో అద్భుతమైన దేశభక్తి గీతాలను ను త్య ప్రదర్శనలు నిర్వహించారు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఎన్ హెచ్ ఏజీఎం ఈ విజయభాస్కర్ ఆర్థిక సహకారంతో కార్యక్రమం నిర్వహించారు కో ఆప్షన్ సభ్యులు ఏడుకొండలు శేఖరు పమిడి శేఖర్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి సుజాత ఉపాధ్యాయుడు ఎం ప్రభాకర్ రెడ్డి శ్రావణి ఎస్మే రబ్బాని ఎస్మే రఫీ నాగలక్ష్మి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలను, కార్యాలయాల్లోనూ ఘనముగా నిర్వహించారు. ముందుగా త్రివర్ణ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకులను స్మరించు కున్నారు. టిడిపి మండల కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఎం సైదులు బాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లక్ష్మీ హుస్సేన్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ జెండా ఆవిష్కరించారు. పంచాయతీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమాలలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, విఆర్ఓ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్. మాజీ సర్పంచులు డివి మనోహర్, కావీటి సుబ్బయ్య, పిడుగు శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ నాయబ్ రసూల్ ఇరి కోటిరెడ్డి, షేక్ కాజా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని వాడ వాడల మువ్వన్నెల జెండాలు అన్ని ప్రభుత్వ మరియుప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక జెండాను ఎగురవేసి78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ ఆదిలక్ష్మి జాతీయ పతాక జెండాను ఎగరవేశారు. మండల పరిష పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బుడంగుంట విజయ జాతీయ పతాక జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ జి వెంకట్రావు జాతీయ పతాక జెండాను ఎగురవేశారు. ఆర్య వైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు పతక జెండాను ఎగరవేశారు. విరాట్ నగర్ ప్రాథమిక పాఠశాల నందు పసల శ్రీనివాసరావు జాతీయ పతాక జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీజడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు నల్లమోతు శ్రీనివాసరావు ఏపిఎం సుధాకర్ వీఆర్వో రవికుమార్ సంజీవరావు జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మద్దిపూడి : మండల కేంద్రమైన మద్దిపూడి లోని వెస్ట్ అంగన్వాడి కేంద్రంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ప్రకాశం జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కెపి హైమావతి, అంగన్వాడి వర్కర్ కొల్లి వెంకట నరసమ్మ,పలువురు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మద్దిపూడి : మండల కేంద్రమైన మద్దిపూడి ప్రాథమిక పాఠశాల(ఏఏ) లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను విద్యా కమిటీ చైర్మన్ గురజాల సురేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగయ్య ప్రధానో ఉపాధ్యాయుణి రాలు ముద్ద వయోల మండల టిడిపి కన్వీనర్ చెరెడ్డి నర్సారెడ్డి,రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ,సార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కో,ఆర్డినేటర్ అబ్బాస్, ఈ డబ్బు గురిజాల విజయ్ భాస్కర్, పాఠశాల ఉపాధ్యానిలు సిహెచ్ కోటేశ్వరమ్మ, సత్యవతి,నంది వర్ధినమ్మ, విద్యా కమిటీ వైస్ చైర్మన్ గండి అన్నమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సారెడ్డి యోగి రెడ్డి, సారెడ్డి పుల్లారెడ్డి, చెరెడ్డి పెద్ద నర్సారెడ్డి,బాల నర్సయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కొనిదెన మోహన్ రావు పాల్గొన్నారు.

జీఎంఆర్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల జీఎంఆర్ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం పాఠశాల కరస్పాండెంట్ జీవీ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వారి ప్రసంగం ద్వారా తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మహనీయుఅల త్యాగాలకు గురుతు స్వాతంత్ర్యం అని ఈ సందర్భంగా తెలిపనారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నాటికలు, దేశభక్తి గీతాలకు నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

వాసవి విద్యానికేతన్లో జాతీయ జెండా రెపరెపలు



విశాలాంధ్ర- మార్కాపురం టౌన్ : స్థానిక వాసవీ విద్యా నికేతన్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ కె రంగయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దేశభక్తి పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం నాయకులు మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి, మాజీ మునిసిపల్ చైర్పర్సన్ వక్కలగడ్డ రాధికా మల్లికార్జున్, వాసవిక్లబ్ నాయకురాలు, వికాస తరంగిణి అధ్యక్షురాలు గోళ్ల వాసుదేవ వరలక్ష్మి హాజరై జెండావిష్కరణ గావించి ఉపన్యసించారు. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఏక పాత్రాభినయనాలు అన్నీ తిలకించి పిల్లలు చదువులోనే కాక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న రంగయ్య సార్ని కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన పిఏట రంజిత్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 350 మంది పాల్గొన్నారు.

ఉప్పొంగిన దేశభక్తి

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మున్సిపల్ కార్యాలయంలో

ఒంగోలు నగర టీడీపీ కార్యాలయంలో

టీడీపీ జిల్లా కార్యాలయంలో

వైసీపీ జిల్లా కార్యాలయంలో

బీజేపీ కార్యాలయంలో

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో

కిమ్స్ హాస్పిటల్‌లో

రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో

నారాయణ ఉన్నత పాఠశాలలో

శ్రీ బాపూజీ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో

లైన్సక్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ కమిటీ ఆధ్వర్యంలో

ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

- ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటుగా విద్యాసంస్థలలో జాతీయ జెండాల ఆవిష్కరణ
- దేశభక్తి ప్రకటింపజేసేలా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఒంగోలు :

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాపితంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్లాయంలతో పాటుగా విద్యాసంస్ధలలో స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, విద్యావేత్తలు జాతీయ జెండాను ఆవిష్క రించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్ధలలో దేశభక్తి చాటిచెప్పేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. విద్యార్ధులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఒంగోలులో...

ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో...

ఒంగోలులో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఆవరణలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాధ సుజాత, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాస రావు,నగర కార్పోరేటర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు నగర టీడీపీ కార్యాలయంలో ...

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ ఆవిష్కరణ కార్యక్రమం మరియు టీడీపీ సీనియర్ నాయకులు షేక్ లాల్ జాన్ బాషా వర్ధంతి కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాస రావు,నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జి కపిల్ బాషా మరియు పార్టీ నాయకులు పాల్గున్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో...

భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి, జెండా వందన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, సంగా తిరుపతిరావు, జిల్లా కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి టి.అనంతమ్మ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి మువ్వా శివ, బ్రహ్మయ్య, పవన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో ...

జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలుఘనంగా జరిగాయి ఈ కార్యక్రమం లో జెండాను ప్రకాశం జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి జండా ఎగురవేశారు, ఈ కార్యక్రమం లో జంకే వెంకటరెడ్డి మాట్లాడుతూ భరతదేశం స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాన్ని లెక్కచేయకుండా ఎందరో త్యాగధనులు పోరాటం చేసి దేశానికీ స్వతంత్రం తేవటం జరిగిందని కొనియాడారు.. కార్యక్రమంలో ఉడా ఛైర్మన్ మీనాకుమారి, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, బోట్ల సుబ్బారావు,రాయపాటి అంకయ్య, గోపిరెడ్డి గోపాల్ రెడ్డి,ఆళ్ల రవీంద్రారెడ్డి, దాసరి కరుణాకర్, కొండా రెడ్డి,ఆంజనేయరెడ్డి, తోటపల్లి సోమశేఖర్, చావలి శివ,శ్రీకాంత్ రెడ్డి,గోపిరెడ్డి గోపాల్ రెడ్డి,నవీన్ కొండూరి, అమర్ నాథ్ రెడ్డి,ఈశ్వరి కట్టా, పనిధపు సుధాకం, అప్పారావు, సుబ్బారావు, సుతారాం శ్రీనివాసులు, రాజు,,ధర్మ నాయక్,అన్ని డివిజన్ల నుండి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా బిజెపి జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను బిజెపి ఒంగోలు అసెంబ్లీకన్వీనర్ యోగయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాద వ్.బిజెపి జిల్లా అదికార ప్రతినిధి బొడ్డులూరి ఆంజనేయులు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమరసింహా. రాయపాటి అజయ్.అల్లరి రామయ్య, తిరుమల,మధు యాదవ్,రవి యాదవ్, నాయక్.తిరుమల శెట్టి శీరాములు, కోటేశ్వరరావు.శాంతమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ...

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు శ్రీపతి ప్రకాశం ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ అనేక వందల మంది స్వతంత్ర సమరయోధుల ప్రాణత్యాగానికి ప్రతిఫలంగా మనకు స్వాతంత్రం వచ్చిందని ఆ మహనీయుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,సేవాదళ్ నాయకులు కొప్పోలు సుబ్బారావు,జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు ఎస్కే రసూల్,కోటేశ్వరరావు,లీగల్ సెల నాయకులు సుదర్శన రవి,కార్మిక సంఘ నాయకులు ఉంగరాల శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు గంగుల పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో...

కిమ్స్ హాస్పిటల మరియు కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఒంగోలు నందు 78 వ స్వాతంత్రం దినోచవం వేడుకలు జరుపుకోవటం జరిగింది.కిమ్స్ హాస్పిటల్ నందు డాక్టర్ వెంకట రమణా రెడ్డి (నెఫ్రాలజిస్ట్) ,కిమ్స్ కళాశాల నందు డాక్టర్ శ్రీహరి మెడికల్ సూపరింటెండెంట్ జండా ఎగరవేశారు.ఈ సందర్భం గా డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉంది. అలాగే డాక్టర్ శ్రీహరి మాట్లాడుతు స్వాతంత్రం కి ముందు మన భారతీయుల ఐక్యతను గురించి వారి పోరాట గురుంచి విద్యార్ధులకు తేలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రజిని,డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ సూర్య మరియు హాస్పిటల్ వైద్యుల , మేనేజర్లు సిబ్బంది, పేషెంట్ అటెండర్లు పాల్గొన్నారు.

రైస్ ఇంజనీరింగ్ కళాశాలలో....

స్థానిక రైతు కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సిద్దా హనుమంతరావు, కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన్న రంగమన్నర్, ట్రెజరర్ సిద్దా భరత్, రాగ కమిటీ చీఫ్ అడ్వైజర్ సిద్దా ప్రవల్లిక, ఆశిష్, ప్రిన్సిపల్ డాక్టర్ కె వి సుబ్రహ్మణ్యం, జెవి రమేష్ బాబు పాల్గొన్నారు. జాతీయ జెండాను సిద్దా భారత్ ఆవిష్కరించారు.

'శ్రీ ప్రతిభ'కు ప్రశంసా పత్రం

78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీ ప్రతిభ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. స్వతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆజాద్ ఇక మహోత్సవాలలో భాగంగా హర్గర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన కారణంగా కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థల సీఈఓ నల్లూరి జయ ప్రకాష్ నారాయణ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న 'శ్రీ ప్రతిభ' సీఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ

నారాయణ ఉన్నత పాఠశాలలో...

స్థానిక ధారా వారి కోటలోని నారాయణ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏజీఎం, ప్రిన్సిపల్ వాకా వేదవతి మాట్లాడుతూ ఎందరో త్యాగ పురుషుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్రం అని పేర్కొన్నారు. రేపటి సగానికి మంచి భవిష్యత్తు అందించేలా ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలోఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో..

బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షులు తాత వెంకట చెంచయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి కొప్పరావూరి సురేష్, ట్రెజరర్ బచ్చు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ఆనాడు పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల కృష్ణమూర్తి, చక్క రాధాకృష్ణమూర్తి, కూరపాటి ప్రకాష్, పల్లపోతు సురేష్, పోకూరి నవీన్ కుమార్, గుర్రం రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

లైన్స్‌క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని సెంట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనముగా నిర్వహించడం జరిగినది. క్లబ్ అధ్యక్షులు ఈదరవెంకటేష్ గారు జెండా ఆవిష్కరణ చేయగా క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్బు పూర్వ అధ్యక్షులు తాతా అశోక్ కుమార్, పోకూరి నవీన్, క్లబ్ కోశాధికారి బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, క్లబ్ సభ్యులు కే శ్రీనివాస్, సతీష్,సత్యనారాయణని సత్కరించడం జరిగినది.

ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రోవగుంట వద్ద గల ఆటోనగర్ నందు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగుల్ మీరా, ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదాం షరీఫ్, సెక్రటరీ ఈఎస్ సత్యం, వైస్ ప్రెసిడెంట్ నవాబ్ జాని, జాయింట్ సెక్రెటరీ భీముడు మేస్త్రి, భీమల సత్యనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు వెలకట్టలేనివి : గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దర్శి తహసీల్దార్ కార్యాలయం ఆగస్టు 15 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఎగుర వేసారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్యంను సాధించేందుకు స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పోరాటాలు, త్యాగాలు, కృషి ఫలితంగా లభించిందన్న విషయాన్ని మరువద్దన్నారు. స్వాతంత్ర్యం రాకపూర్వం మన దేశం విదేశీయుల కబంధ హస్తాల్లో ఉండేదని, వారి పాలనలో మనకు ఎటువంటి స్వేచ్ఛ ఉండేదికాదన్నారు. స్వాతంత్ర్యం సాధించిన తరువాత భారతీయులకు స్వేచ్ఛ లభించిందని, దీని ఫలితంగా భారత రాజ్యాంగం ఏర్పడి, దేశ పౌరులుగా కొన్ని హక్కులు, బాధ్యలు వచ్చాయన్నారు. అనంతరం తహసీల్దార్ మామిళ్లపల్లి శ్రావణ్ కుమార్ ఏర్పాటు చేసిన జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సిఐ రామారావు, కమిషనర్ మహేశ్వరరావు, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

త్యాగధనుల ఆత్మ బలిదానాలే స్వాతంత్ర్య ఫలాలు - బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి వైసీపీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి 78 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ త్యాగధనుల ఆత్మ బలిదానాలే స్వతంత్ర ఫలాలుగా మనం అనుభవిస్తున్నా మని అన్నారు. స్వాతంత్ర కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ వంటి పలువురు నేతలను స్మరించు కోవాలని అన్నారు. మనమందరం నడుచుకోవాలని అన్నారు. ఎంపీపీ అచ్చయ్య, మాజీ ఎంపీపీ దేవదానం మాజీ సింగిల్‌గా ఉండే అధ్యక్షులు వేమరెడ్డి చెన్నారెడ్డి వార్డ్ కౌన్సిలర్ మోహన్ రెడ్డి పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యర్రగుంట్ల స్కూల్‌లో..

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూలులో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో స్కూలు హెచ్ఎం శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా ఎగిరే...మది మురిసే

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్రం కోసం అమరులు చేసిన త్యాగాలను గుర్తుకు తెచ్చుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎల్ లక్ష్మి నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆర్ జనార్ధన్ జాతీయ జెండాను ఎవరు వేశారు. ఉపాధి కార్యాలయం వద్ద ఏపీఓకే నాగరాజు, వెలుగు కార్యాలయం వద్ద ఏపిఎం ఎం హనుమంతరావు, గృహ నిర్మాణ శాఖ కార్యాలయం వద్ద ఏఈసిహెచ్ హనుమంతరావు, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఈవో ఓ జే సుబ్బారావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ వి నాగమల్లేశ్వరరావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారులు ఎంజాస్మిన్,జె వెంకటేశ్వర రెడ్డి, గ్రంథాలయం వద్ద వి విజయ కుమారి, పశు వైద్య శాఖ కార్యాలయం వద్ద పశువైద్యాధికారి ఎం.విజయ లక్ష్మి, హై స్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద ప్రిన్సిపాల్ ఏ సునీత, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏఈఎస్ వీరబ్రహ్మం, మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారులు బి.మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్, మండలంలోని పాఠశాలలు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాల వద్ద జాతీయ జెండాలు ఎవరు వేశారు. వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగానే మన దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం సిద్ధించిందన్నారు.

విశాలాంధ్ర-కురిచేడు : ఎందరో మహానుభావుల త్యాగఫలమే మనకు స్వాతంత్రం లభించింది అని కురిచేడు మండల తాసిల్దార్ రజని కుమారి తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ప్రవేటు పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఎగురవేశారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ జెండా ఎగుర వేసి జెండాకు వందనం చేశారు. అలాగే మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ లో జెండా ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు అలాగే ప్రైవేటు

పాఠశాలలో రాఘవేంద్ర విద్యా సంస్థల యందు డైరెక్టర్ జెబి రామారావు జెండా ఎగురవేశారు అలాగే పాఠశాల విద్యార్థుల ద్వారా ఎన్ ఎస్‌వి కాలనీ నుండి స్థానిక ప్రధాన కూడలి వరకు విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రమాదేవి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్, పంచాయతీ కార్యా లయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఎంపీపీ ఉషామురళీ మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల త్యాగఫలంతో పొందిన స్వేచ్ఛా భారతావనిలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి అందరికీ విద్య, వైద్యం, సమానత్వం కల్పించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, ఎంఈఓ ఎన్.సాంబశివరావు, ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ, ఏపీయం జి.వెంకటే శ్వర్లు, ఏపీఓ టి.దేవయ్య, కో ఆప్షన్ షేక్.గఫార్, జడ్‌పీటీసీ యం.సుధాకర్, ఎంపీటీసీ గుంటు అమ్మాజీ అజయ్, మాజీ జడ్‌పీటీసీ పులిమి రమణా యాదవ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపీ పార్టీ కార్యా లయం ముందు స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరిబాబు, పోలీసు స్టేషన్‌లో సీఐ రాములు నాయక్, ఎంపీడీవో

సీపీఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం

విశాలాంధ్ర-కనిగిరి : స్వతంత్ర పోరాటంలో సిపిఐ పాత్ర అలుపెరుగనిది అని కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ అన్నారు. గురువారం కనిగిరిలోని దర్శి చెంచయ్య భవన్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏసుబరి రవీంద్ర బాబు, మాజీ ఎస్టియు రాష్ట్ర బృంగి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నప్పటికీ నేడు దేశంలో ఆర్థిక అసమానతలు పేదల పేదలగానే మిగిలిపోతున్నారని ధనవంతులు అత్యంత అత్యంత సంపన్నులుగా విరజి ల్లుతున్నారని మోడీకే ఇది సాధ్యమైందని అన్నారు. రానున్న రోజుల్లో భారత దేశంలో అత్యంత పేద పేదరిక దేశంగా వికసిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత



హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ప్రముఖ న్యాయవాది సాహిద్ (జానీ), ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట సుబ్బారావు, అధ్యక్షులు మీరావలి, చేతి వృత్తిదారుల సంఘం అధ్యక్షులు ఖాదర్బాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, ఇఫ్ రాజ్, గూడూరిసురేష్, సాహిద్, ఏఐటీయూసీ నాయకులు కాసిం వలి, మహిళా సమైక్య నాయకులు అంజమ్మ, అంకమ్మ, సిపిఐ శాఖ నాయకులు షరీఫ్, అంత్రుల్ల, కోటయ్య సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యాలయంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, పంచాయతీ ఆఫీసులో సర్పంచి అరుణాబాయి, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఇ సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ అల్లూరయ్య, నలంద హైస్కూల్ లో కరస్పాండెంట్ పద్మజ ఓబుల్ రెడ్డి, కేజీబీవీ స్కూల్ లో ప్రిన్సిపాల్ తిరుమల దేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కంభం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బోదయ్య ఉప సర్పంచ్ ఖాసిం, కంభం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఆవరణలో సబ్ రిజిస్టర్ బి చింపిరయ్య బాబు ఆధ్వర్యంలో వారి వారి కార్యాలయాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వీరు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సబ్ రిజిస్టర్ బి.చింపినయ్య పిల్లలకు స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల ఉపాధ్యక్షుడు ఎన్ రామమూర్తి టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ (దాదా) కంభం పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య సచివాల సిబ్బంది పంచాయతీ సిబ్బంది సబ్ రిజిస్టర్ సిబ్బంది రైతులు ప్రజా ప్రతినిధులు పిల్లలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండలంలోని వాడ వాడల మువ్వవెన్నెల జెండాలు అన్ని ప్రభుత్వ మరియుప్రైవేటు పాఠశాలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక జెండాను ఎగురవేసి78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు డిపూటీ తాసిల్దార్ సాలమ్మ జాతీయ పతాక జెండాను ఎగరవేశారు. మండల పరిష పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి గుమ్మ పద్మజ జాతీయ పతాక జెండాను ఎగురవేశారు.

పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ అంకమ్మరావు, జాతీయ పతాక జెండాను ఎగురవేశారు. స్థానిక అడవి శాఖ కార్యాలయానందు అదిశాఖ అధికారి విశ్వేశ్వరరావు, పతక జెండాను ఎగరవేశారు. వైచర్లపల్లె మోట్ల వద్ద మోడల్ స్కూల్ నందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డిజాతీయ పతాక జెండాను ఎగరవేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మస్తాన్ నాయక్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిత్తూరు హరిక, గ్రంథాల యంలో గ్రంథ పాలకుడు సుబ్బారెడ్డి, స్థానిక హై స్కూల్ నందు నారాయణరెడ్డి, భ్రమరాంబ డిగ్రీ కళాశాల రెస్పాండెంట్ బట్టు రమణారెడ్డి, జాతీయ పతాక జెండాలు ఎగరవేశారు గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల యందు జయలక్ష్మి . జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఆయా సంబంధించిన అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

చంద్రబాబుకు పాలాభిషేకం

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక బొమ్మల సెంటర్‌లో గురువారం పర్చూరు మండల డీలర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సీఎం చంద్రబాబు నాయుడుకు పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో చౌక ధరల దుకాణాల నుండి నిత్యావసరా లు అందిస్తామని, వాహనాల ద్వారా పంపిణీ నిలుపుదల చేస్తామని ప్రభు త్వం ప్రకటించినందుకు సిఎంకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీలర్లు కిషోర్, రాఘవయ్య, నాగేశ్వరరావు, వెంకటరావు, శివయ్య, శ్రీనివాసరావులుఉన్నారు.

మాజీ సైనికులకు సన్మానం

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని చెరుకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సైనికులను, క్లాప్ కార్మికులను సన్మానించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరం సుబ్బారావు, వైస్‌ఎంపిపి పాలేరు వీరయ్య, మాజీ సర్పంచ్ దాసరి రామకృష్ణ, కార్యదర్శి కొసనా సత్యనారాయణ, హెచ్ఎం సుబ్బారావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, ప్రదేశిక సభ్యులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని అడుసుమల్లిలో గల శబరి గిరిజన మహిళా మండలిలో ఉంటున్న వృద్ధులకు విశ్రాంత నవోదయ పాఠశాల ఉపాధ్యాయుడు పిన్నక పాంబయ్య పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు.

మద్యం బెల్టు దుకాణాలపై దాడులు

విశాలాంధ్ర - అద్దంకి : డ్రై డే సందర్భంగా గురువారం పట్టణంలోని మద్యం బెల్ట్ దుకాణాలపై ఎస్.ఈ.బి అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇందిరా నగర్‌కు చెందిన బత్తుల రమేష్ బాబు,నంబూరివారిపాలెంకు చెందిన షేక్ అన్వర్ భాషాపై కేసులు నమోదు చేసి వారి వద్ద అమ్మకానికి నిల్వ ఉంచిన 23 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఈ.బి ఎస్సై వి.సైమన్ తెలిపారు. దాడులలో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లూరు ఎస్సైగా ఏడుకొండలు

విశాలాంధ్ర-కొల్లూరు: కొల్లూరు పోలీసు స్టేషన్ ఎస్సైగా జి. ఏడు కొండలు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు కొల్లూరు ఎస్సైగా వచ్చిన రవీంద్రరెడ్డిని ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా బదిలీ చేయడంతో, బాపట్ల వీఆర్‌లో ఉన్న ఏడుకొండలను నియ మిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. కొల్లూరు ఎస్ఐగా నియమితులైన ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు సిబ్బంది ఆయనను అభినందించారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల నందు ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయం నందు చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ,తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ శ్రీచరణ్,మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ అవిశన జ్యోతి జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.స్థానిక పాత బస్టాండ్ సెంటర్ నందు ఏఐటీయూసీ అనుబంధ సంస్థ రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. యూనియన్ అధ్యక్షులు చిలకా ఏసు,కార్యదర్శి అరిగెల గురవ య్య,కార్మికులు చిలకా పాపయ్య,వెంకట్రావు, మస్తాన్‌వలి,దర్గా శ్రీను,ఏసురత్నం,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద...

విశాలాంధ్ర-పర్చూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం ఘనంగా జరిగాయి. ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, ఎంఈఓ వెంకటరామయ్య, ఎంపిపి ఆనందకుమారి, వైస్‌ఎంపిపి కోట ప్రసన్న, కోఆప్షన్ సభ్యులు షేక్ కాలేషావలి, ఉపాధి, కార్యాలయ సిబ్బంది వేడుకలలో పాల్గొన్నారు.

రోటరీ గంగ ప్లాంట్ వద్ద...

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రోటరీ గంగ ప్లాంట్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, కార్య దర్శి ఆంజనేయులు, సభ్యులు కోటా శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, చంద్రం, జి.శ్రీనివాసరావు, వెంకన్న, సుబ్బారావు ఉన్నారు.

కొల్లూరులో...

విశాలాంధ్ర- కొల్లూరు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రవేటు పాఠశాలల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువారం కొల్లూరు మండలపరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ జాతీయ జండాను ఆవిష్క రించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ అర్జున్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి కావ్యలు జాతీయ జండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మార్టూరు : కిడ్నీ వ్యాధి గ్రస్తుడికి కాలేషా సైదా,చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎం.సి.పి.ఐ.యు రాష్ట్ర నాయకులు షేక్ మొహిద్దీన్ భాష ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతమాగులూరు మండలం కొమ్మాలపాడులో సిపాయి మౌలాలి అనే యువ కుడు రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చేయించుకుంటూ కుటుంబం గడవక ఆర్థిక ఇబ్బందులతో భార్యా పిల్లలను పోషించుకోలేక దీనస్థితిలో ఉన్నారన్నారు.దీనిని గమనించిన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, డాక్టర్ ఎక్రే లేబరేటరీ అధినేత కాలేషా మొహమ్మద్ షఫీ 78వ స్వాతంత్ర దినోత్సవం రోజు రూ.6000 ఆర్థిక సాయం అందించటం అభినందనీ యమ న్నారు.అంతేకాకుండా గత నాలుగు సంవత్సరాలుగా ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను నేటి నుంచి జనవరి 26 తేదీల్లో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు కిడ్నీ పరీక్షల్లో రాయితీ ఇస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావటం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు కాలేషా ఖాదర్ భాష,కాలేషా వలి, గంగవరం ఖాసీం సైదా, స్థానికులు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యం

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం నేడు ప్రజలు అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. గురువారం టీడీపీ ,మున్సిపల్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జండా వందనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ జాతులు, మతాలు, కులాలు కలిసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం భారత దేశమని ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ప్రగతిపథంలో సాగుతున్న భారతదేశం,ప్రపంచానికే ఆదర్శమన్నారు. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత మున్సిపల్ పారిశుద్ధి వాహనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి,మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, తెలుగుదేశం,జనసేన,బిజెపి, నాయకులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు ఉపాధ్యాయుడి విరాళం

విశాలాంధ్ర - చీరాల: పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా పునఃప్రారంభించిన అన్నా క్యాంటీన్ల పథకానికి చీరాలకు చెందిన టీచర్ వంకా ప్రభాకర్ రావు రూ.5000లను అన్నా క్యాంటీన్ ఎకౌంటుకు విరాళంగా పంపారు.సీఎం చంద్రబాబు పిలుపుమేరకు ఈ విరాళాన్ని పంపానని మరిన్ని ప్రజాపయోగ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభాకరరావు ఆకాంక్షించారు.

ప్రతిభ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - అద్దంకి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రొటేరియన్ మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన ద్యార్థులకు పదివేల రూపాయల నగదు పారితోష కాలను అందించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గురవయ్య,ఎంఈఓ గంగాధరరావు, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వీరయ్య,చుండూరి మురళి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఎస్సై వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని 216 జాతీయ రహదారిపై ఉన్న టీ దుకాణాలను, రెస్టారెంట్లను వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రహదారి ప్రక్కన ఉన్న హెూటల్స్ వారికి పోలీసు వారు తగు సూచనలు సూచించారు.జాతీయ రహదారికి ఐదు మీటర్ల దూరంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవా లని,ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని అట్లు అధిగమించినచో కఠిన చర్యలు తప్పవని దుకాణ యజమానులకు పోలీసులు హెచ్చరించారు. ఏఎస్సై శామ్యూల్,ఏఎస్సై కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్,హెడ్ కానిస్టేబుల్ శివారెడ్డి పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా ఆనంద ఉత్సాహాలతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ప్రాంగణాల్లో ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు.రేపల్లె న్యాయస్థాన భవన ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందన స్వీక రించారు. విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ సురేష్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఎంపీడీవో శివ పార్వతి, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఇన్‌ఛార్జి సాంబశివ రావు,పంచాయతీరాజ్ కార్యాలయంలో వెంకట వరప్రసాద్, రేపల్లె పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ సీఐ మల్లికార్జున రావు,ఎస్సై హరిబాబు,రూరల్ పట్టణ పోలీస్ సిబ్బంది,మహిళా కానిస్టేబుల్, జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రాంగణ ఆవరణలో గల జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం,విగ్రహాలకు పోలీసు అధికారులు, పూలమాలవేసి నివాళులర్పించారు.

- రేపల్లె మండల తహసీల్దార్ కార్యాలయం,ఆవరణలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, జాతీయ జెండాను ఎగురవేశారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు.సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో అధికారి మల్లికార్జునరావు, ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రాంగణంలో ఇన్చార్జి అధికారి మాణిక్యం,ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం ఆవరణలో ఇన్చార్జి సిఐ మౌలాలి,ఎస్సీ సోషల్ వెల్ఫేర్ కార్యాలయం ఆవరణలో అధికారి సత్యనారాయణ,త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

- మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో చైర్పర్సన్ కట్టమంగ సుబ్బారావు జాతీయ జెండాని ఎగరవేసి గౌరవ వందన స్వీకరించారు.మున్సిపల్ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, హెచ్ఎం శ్రీదేవితో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.ఆంధ్ర రత్న మున్సిపల్ హై స్కూల్ శిరిడి సాయి హై స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.

- వైసీపీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, పట్టణ వైసీపీ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి,జాతీయ జెండాను ఎగరవేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ కృష్ణకుమారి,ఏబిఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రవిచంద్ర కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఐఆర్ఎఫ్ విద్యాసంస్థల అధినేత రెబ్బ ఇమ్మానుయేల్,ఆర్‌సి కాలేజీ ఆవరణలో,జె.ఎల్.బి కాలేజ్ ఆవరణలో ప్రిన్సిపాల్ బేగం,విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో ప్రిన్సిపాల్ సాజిద్ భాష,ఆదర్శ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ షేక్ మొహిద్దిన్, శ్రీ హంస జూనియర్ కాలేజ్ నందు డైరెక్టర్ జి.సత్యనారాయణ, శ్రీ విశ్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఓరియంటల్ హై స్కూల్ ప్రాంగణంలో హెచ్ఎం శేష తల్ప సాయి,రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో డైరెక్టర్ కుర్ర అపర్ణ, రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో సూపర్డెంట్ డాక్టర్ సుధాకర్,రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయ ఆవరణలో బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఆవరణలో మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు.ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల్లో చిన్నారి బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ...

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రేపల్లె ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో ఆర్డిఓ హేలా షారోన్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బడుగు విజయేంద్రరావుకు ప్రశంస పత్రాన్ని ఆర్డిఓ అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి జాన్ పీటర్,కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో...

విశాలాంధ్ర - రేపల్లె : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో ప్రిన్సిపాల్ ఎస్.కె సాజిద్ భాష జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్రమని మనమందరం జాతీయ నాయకుల సేవలను మరువరాదన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రిజ్వాన,ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో...

78వస్వాతంత్రదినోత్సవం సందర్భంగా రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ఎగరవేసి గౌరవ వందన స్వీకరించారు. స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంతాని మురళీధరరావు,జీవి నాగేశ్వరరావు, సిహెచ్ నాగమల్లేశ్వరరావు,వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, పట్టాభి రామారావు,ధర్మ తేజ, రవిశంకర్,సురేష్, కోటేశ్వరరావు,ఖాదర్ భాష,ఏ.డానియల్, భీమశంకర్ రావు,దాసరి అమర్నాథ్,వెంకటేశ్వరరావు కొలుసు,గౌరీ రామకృష్ణ,కొరుసు రామకృష్ణ,డొక్కు రెడ్డయ్య,రామారావు, తెలుగు మహిళా ప్రతినిధులు వై.శ్రీలక్ష్మి,నాగశ్రీ,పొన్నూరు గౌరీ రామకుమారి,అంక నాగదేవి,లక్ష్మి నరసమ్మ, డి.జయప్రద,జి.విజయలక్ష్మి, బాలా త్రిపుర సుందరి,తెలుగుదేశం,జనసేన,బిజెపి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్లలో...

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సతీష్ మెరైన్ కంపెనీలో ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాని ఎగురవేసి ఉద్యోగుల అందరికీ సతీష్ మెరైన్ అధినేత మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాపట్ల టౌన్‌లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణతొ కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి భావాలు,సామాజిక స్పృహ నేటి తరం అలవరుచు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర యువ మోర్చా ట్రెజరర్ కృష్ణ చైతన్య ,బాబు నాగేంద్ర,కొత్ర రామకృష్ణ, రమేష్, తిలక్,కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు,భావనారాయణ,గణేష్, క్రిష్ణ ప్రసాద్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో...

విశాలాంధ్ర - నిజాంపట్నం : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు,జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ షాకీర్ పాషా, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 శేషు గోపాలం, నిజాంపట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కెకె.తిరుపతిరావు,నిజాంపట్నం జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం శివన్నారాయణ ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య,ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరినాథ్ బాబు,నిజాంపట్నంఎక్స్ సర్వీస్ మెన్ అసోషియేషన్ కార్యాలయంలో ఆర్డినరీ కెప్టెన్ షేక్ సుల్తాన్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ గౌస్ ఆధ్వర్యంలో మాజీ సైనికులు, నిజాంపట్నం టీడీపీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలల్లో సర్పంచులు - సెక్రటరీలు, మండలంలోని అన్ని ప్రభుత్వ - ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తదితరులు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు.ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ...

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అబ్జల్,టీడీపీ నాయకులు వెంకటపతిరాజు, నారాయణ తదితరులు ఎగరవేసి గౌరవ వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో చందోలు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవలో....

విశాలాంధ్ర - బల్లికురవ : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ మువ్వన్నెల జెండాను చేతబట్టి తమ దేశభక్తిని చాటుకున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ సచివాలయాలు పాఠశాలల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారులు,ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు.పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పలు పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తిని చాటే విధంగా నిర్వహించిన పలు సాంస్కృతికా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చెరుకుపల్లిలో...

విశాలాంధ్ర - చెరుకుపల్లి : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ వ్యాపార సంస్థలు ఘనంగా నిర్వహించాయి.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్ పద్మావతి జండా

వందనం చేశారు.స్థానిక మండల కార్యాలయంలో ఈవోపీఆర్డి జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేయించారు.

అలాగే రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టార్ బీమా భాయ్ జెండా వందనం చేశారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్సై టి.అనిల్ కుమార్ జెండాఎగురవేసి గౌరవ వందనం చేశారు.అలాగే అన్ని పంచాయతీ కార్యాల యంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘీ యులు ఎగురవేసి గౌరవ వందనం చేశారు.మొత్తం మీద మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

ఎంఈఓ వెంకటేశ్వరరావుకు ఉత్తమ ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : బాపట్లలోని పోలీస్ పేరే గ్రౌండ్ ఆవరణలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పిట్టలవానిపాలెం మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఉయ్యూరు వెంకటేశ్వరరావు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఎంపీ టి.కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావును మండలంలోని అధికారులు, ఉపాధ్యాయులు,పలువురు అభినందనలు తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మురళి తెలిపారు.బుధవారం మండలంలోని అడవులదీవి పంచాయతీ తోటవారిపాలెం గ్రామంలో వైద్య సిబ్బందితో సర్వే నిర్వహించారు.అలాగే గ్రామంలో మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమల లార్వా వద్ధి చెందకుండా,దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు లార్వా నిరోధక రసాయనాలను పిచికారీ చేయించారు.ఈ కార్యక్రమంలో సాంబశివరావు, వంశీ,ఆశా వర్కర్లు సుజాత,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దాతలు సహకారం అభినందనీయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థులకు దాతలు చేస్తున్న సహకారం అభినందనీయం అని తహసీల్దార్ షాకీర్ పాషా అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో నెంద్రగండి వెంకటరమణ (పురోహితులు) అయన తండ్రి రామ మూర్తి జ్ఞాపకార్థం నిజాంపట్నంలోని శివపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించడానికి ఏర్పాటు చేసిన నోటు పుస్తకాలను గురువారం తహసీల్దార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అందజేశారు.78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తొలుత పాఠశాలలో జాతీయ జెండాను తహసీల్దార్ ఎగరవేసి గౌరవ వందనం చేశారు.అనంతరం తహసీల్దార్ను రెడ్ క్రాస్ ప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శేషు గోపాలం,కొల్లిపర శ్రీనివాసరావు,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్ భార్య అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రముఖ ఫోటో గ్రాఫర్ పివి నాగరాజు భార్య అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆమె మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు.లక్ష్మి భర్త నాగరాజుతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు అన్నం సతీష్ ప్రభాకర్ ధైర్యం తెలిపారు.అంగన్వాడీ కార్యకర్తగా చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తూ వారిని సొంత పిల్లల్లా చూసుకునే లక్ష్మి మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్వాతంత్ర్య సమర వీరుల త్యాగ ఫలంగా సాధించుకున్న స్వరాజ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత నేటి యువత మీద ఉందని,నేటి విద్యార్థులు స్వాతంత్ర్య సమర వీరుల జీవితాలను ఆదర్శంగా చేసుకుని ఉన్నతాశయాలతో జీవించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి పేర్కొన్నారు.వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,ఎన్.సి.సి. గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎన్. ఎస్.ఎస్. విద్యార్థులతో రక్త దానం,వన మహోత్సవం వంటి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములవుతున్నామని, కావూరివారిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకోవడం ద్వారా ఆ గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఓ.ఎస్.ఏ డాక్టర్.ఐ.వి.వై. రామారావు,ఎన్.సి.సి.ఇంచార్జి డాక్టర్ జి.వినయ్ కుమార్,ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జి డాక్టర్ పి.మోహన్ రావు పూర్వ అసోసియేట్ డీన్లు,వివిధ విభాగాధిపతులు, ఏ.ఏ.జి.టి.సి.డి. సభ్యులు బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విజయలక్ష్మిపురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు జాతీయ జెండాను ఎగురవేసి మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి,సెక్రటరీ సయ్యద్ అఖిల్,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యురాలు మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో....

విశాలాంధ్ర - యద్దనపూడి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందన స్వీకరించారు.తహసిల్దార్ కార్యాలయంలో తసిల్దార్ కే.రవి కుమార్ జాతీయ జెండాను ఎగురవేయగా,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం,పోలీస్ స్టేషన్లో ఎస్సై రత్నకుమారి,స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ సిహెచ్ గోపి పాఠశాలల్లో

ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రావి శ్రీనివాసరావు,ఆర్ఐ విష్ణు,అధికారులు,నాయకులు పోలీస్ సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల ఉత్తమ విలేజ్ ఆఫీసర్గా చల్లా బ్రహ్మ తేజ ఉన్నతాధికారుల నుండి గురువారం ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఒంగోలులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ముండ్లమూరు తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ జి పుల్లారెడ్డి, ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఏ స్రవంతి, ఆర్ఐ కెవి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, వీఆర్వోలు సిబ్బంది అభినందనలు తెలిపారు.

సుబ్బారెడ్డికి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-దర్శి : మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్లో డిపిఎం ఓఎన్వి సుబ్బారెడ్డికి కుష్టు వ్యాధి నియంత్రణలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గురువారం కలెక్టర్ మరియు మంత్రి డోలా చేతుల మీదుగా ప్రశంసా పత్రమును అందుకున్నారు. గత సంవత్సరం 73 కుష్టు వ్యాధి కొత్త కేసులను ఈ ఏడాది ఇప్పటివరకు 34 కొత్త కేసులను గుర్తించారు. ప్రారంభ దశలు కుష్టు వ్యాధి కేసులను గుర్తించి వ్యాధి నియంత్రణలో ఉత్తమ ఫలితం కనిపించినందుకు ప్రశంసా పత్రమును అందించడం జరిగిందని ప్రశంస పత్రం గ్రహీత సుబ్బారెడ్డి తెలిపారు.

ఉత్తమ సీనియర్ అసిస్టెంట్గా సత్యనారాయణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న సింగంశెట్టి సత్యనారాయణకు ఉత్తమ సేవా పురస్కారం అవార్డు దక్కింది. ఒంగోలులోని కలెక్టర్ వారి కార్యాలయంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

జిల్లాస్థాయిలో ముండ్లమూరు మండల అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించి చురుగ్గా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకు ఈ సేవ పురస్కారం దక్కింది. ఎంపీడీవో ఆర్ జనార్ధన్, ఈఓపిఆర్డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉత్తమలైన్ ఇన్స్పెక్టర్గా నక్కారమేష్ బాబు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచర్ల మోటు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న నక్కారమేష్ బాబు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ లైన్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉత్తమ తహసీల్దార్గా సురేష్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలం తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న, ఆవుల సురేష్ జిల్లా స్థాయి ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా, గురువారం ఒంగోలు పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లోరాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమిళ్ అన్సారియా, జిల్లా ఎస్పీ దామోదర్ ,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ,జాయింట్ కలెక్టర్లు చేతుల మీదుగాఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. కనిగిరి మండల తహసీల్దార్గా పని చేసినప్పుడు, ఉత్తమ సేవలందించినందుకు గాను, ఆయన సేవలను గుర్తించి జిల్లాఉత్తమ తహసీల్దార్ అవార్డు అందజేశారు.

ఉత్తమ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్కు అవార్డు ప్రధానం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక గృహ నిర్మాణ శాఖ ఆఫీసులో వర్క్ ఇన్స్పెక్టర్గా పనిచేయుచున్న మరియబాబుకు అవార్డును అందుకున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో పోలీస్ పేరెంట్ గ్రౌండ్లో జరిగిన ప్రధాన అవార్డుల వేడుకలలో భాగంగా మరియా బాబుకు జిల్లా గృహ నిర్మాణ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అధికారి పేరయ్య చేతులు మీదుగా ఈ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా మరియా బాబు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి గొట్టిపాటిని కలిసిన ఎస్సై

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమారును చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో గురువారం బల్లికురవ ఎస్సై జీవీ చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని శాంతిభద్రతలు తదితర అంశాలపై చర్చించారు.

రవిప్రదీప్‌కు అభినందన

విశాలాంధ్ర - రేపల్లె : తీర ప్రాంతాల్లో నివసిస్తున్న యానాది,ఎరుకల, బుడబుక్కల, సంచుల, జాతులను గుర్తించి వారి కుటుంబాలకు కావలసిన కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాలను కలుగజేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న సిఫార్డ్ స్వచ్ఛంద సంస్థ సేవలను గుర్తించి పంద్రాగస్టు నాడు ప్రభుత్వం ప్రశంసా పత్రాన్ని అందజేసింది. బాపట్ల, గుంటూరు జిల్లాలలోని బాలల సమస్యల పరిష్కారానికి బాలల హక్కుల సంరక్షణ కోసం గత 12 సంవత్సరాలుగా విశేష కృషి కలుపుతున్న సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ నిస్వార్థ సామాజిక సేవకుడు కొమరా బత్తిని రవి ప్రదీప్‌కు బాపట్ల జిల్లా కేంద్రంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే వేగేశన, కొండయ్య జిల్లా కలెక్టర్ వెంకటమురళి ఇతర అధికారుల సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సిఫార్డు సంస్థ యాక్సిస్టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ జిల్లా కో-ఆర్డినేటర్ బడుగు కిషోర్,సిఫార్డ్ చైల్డ్ రైట్స్ ఆక్టివిటీస్ కోఆర్డినేటర్ అడుసు మల్లి ప్రభాకర్ రావు, ప్రోగ్రాం కన్వీనర్ జాలాది దేవదానం తదితరులు అభినందించారు.

స్వీట్లు తినిపించుకున్న హిందూ,ముస్లింలు

విశాలాంధ్ర - చీరాల : చీరాలలో హిందూ ముస్లింలు కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విభిన్న మతాలు కులాలు కలసీ జీవించే ఏకైక దేశం భారతదేశమన్నారు. ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ప్రగతి పథంలో సాగుతున్న మన దేశం ప్రపంచానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవాచార్యులు,సయ్యద్ బాబు,షరీఫ్,కలాం,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - చీరాల : గత పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించామని పాఠశాల అభివృద్ధిలో పూర్తి సహకారం అందిస్తామని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఆకుల సరస్వతి అన్నారు. గురువారం కేజీఎం గర్ల్స్ హై స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆకుల సరస్వతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన షేక్ మోతి,సయ్యద్ సమీనాలకు దాతలు అందించిన నగదు బహుమతులను పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ గూడూరు కిషోర్ బాబు అందించారు. పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన 36 మంది విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.కృష్ణమోహనరావు,ఉపాధ్యాయులు పివి బాబు, హైమావతి, సుబ్బయ్య,అపర్ణ, శ్రీదేవి,శ్యామల,రాణమ్మ,సుహాసిని పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అమరవీరుల పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని బాపట్ల పార్లమెంట్ ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎంపి, ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 200 సంవత్సరాలు బ్రిటీష్ పరిపాలనలో బానిస తత్వమైన జీవితాన్ని గడిపిన భారతీయులు, బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య సాధించ డానికి దేశ ప్రజల తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా త్యాగం చేసినటువంటి మహనీయుల త్యాగ ఫలమే ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటు నమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు గలపల శ్రీను,నిజాం,జంగం ప్రవీణ్,పల్లం సరోజినీ, ఝాన్సీ,గిరిజా రాణి, మున్సిపల్,సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : స్థానిక కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్లో నూతనంగా నిర్మించిన అదనపు గదులను కంప్యూటర్ విభాగాన్ని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ఆవరణలో మువ్వన్నెల జెండా ఎగురవేసి తెలుగుదేశం పార్టీకి సేవలందించిన నలుగురు వృద్ధులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి చిన్నారులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించాలని అందుకు ప్రధాన భూమిక వహించాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి ముందు తదుపరి స్వాతంత్రం కోసంగా ప్రాణాలు అర్పించిన త్యాగధనుల జీవిత గాధలను విద్యార్థులకు తెలియపరచాల్సిన బాధ్యత ఉందన్నారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు,కోగంటి రాజేష్,అమ్మిశెట్టి కిషోర్, దొప్పలపూడి సుధాకర్,సురేంద్ర పాల్గొన్నారు.

గంజిపాలెం మదర్సాలో ఘనంగా పంద్రాగస్టు వేడుక

విశాలాంధ్ర - చీరాల : గంజిపాలెంలోని మదర్సా అన్వారుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మౌలానా అబ్దుల్ రహీం జాతీయ పతాకాన్ని ఎగురవేసి,చీరాల పురవీధుల్లో త్రివర్ణ పతాకాలతో,దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి మహమ్మద్ అబీద్,గని మొహమ్మద్,సయ్యద్ జిలానీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేత

విశాలాంధ్ర-అద్దంకి: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అద్దంకి మున్సిపల్ కమీషనర్ సత్యన్నారాయణ,మున్సిపల్ ఏఇ మరియదాసు,తహశీల్దార్ కార్యాలయ ఎమ్ఆర్ఐ శంకర్‌లకు రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా ప్రశంశా పత్రాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటమురళి,చీరాల శాసన సభ్యులు ఎంఎం మాలకొండయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

విశాలాంధ్ర - చీరాల : ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పవని భానుచంద్రమూర్తి జిల్లా స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవా పతకం అందుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్,బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,కలెక్టర్ జె.వెంకట మురళి,ఎస్పీ తుషార్ డూడీ తదితరుల సమక్షంలో గురువారం బాపట్ల పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాపట్ల జిల్లా ఎన్జిసి కోఆర్డినేటర్‌గా జీవవైవిధ్య పరిరక్షణ,ఎకో క్లబ్‌లు పర్యావరణ హిత జీవన శైలి తదితర కార్యక్రమాల నిర్వహణలో చక్కని సేవలు అందించినందుకు ఈ పురస్కారం దక్కిందని భాను అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు మెంబర్ సెక్రటరీ బివిఏ కృష్ణమూర్తి,జిల్లా డీఈవో జి.వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేశారు. చీరాల ఎంఈవో పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.

ప్రతిభకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - చీరాల : డిఆర్డిఏ ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పని చేసిన చీరాల మండల ఎపీఎం గద్దె పెద సుబ్బారావుకు గురువారం జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ప్రశంస పత్రం జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా అందజేశారు.

వాలేశ్వరావుకు ఉత్తమ సేవ ప్రశంస పత్రం అవార్డు

విశాలాంధ్ర - రేపల్లె : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పేరెడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ రేపల్లె పోలీస్ స్టేషన్ స్టేబుల్ వాలేశ్వరరావుకు బెస్ట్ అవార్డు ప్రశంస పత్రాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,కలెక్టర్ వెంకట మురళి,ఎస్పి తుషార్ దూడీ చేతుల మీదగా ప్రశంసా పత్రం,ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వాలేశ్వరావును పలువురు పోలీస్ అధికారులు, సహచర మిత్రులు, రేపల్లె ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.